**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 303 | గురువారం 5-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## మావోయిస్టులు తీవ్రవాదులు కాదు

**అమిత్‌షా శీర్షాసనమేసినా ఆ సిద్ధాంతాన్ని తుడిచిపెట్టలేడు**

**రావి నారాయణరెడ్డి జయంతి సభలో కె.నారాయణ**

**హైదరాబాద్ సిటీ, జూన్ 4:** మావోయిస్టులను తీవ్రవాదులుగా బీజేపీ దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని, వారు తీవ్రవాదులు కాదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ యోధుడు, పద్మవిభూషణ్ రావి నారాయణరెడ్డి జయంత్యుత్సవాలు జూబ్లీహిల్స్ రావి నారాయణరెడ్డి ఆడిటోరియం వేదికగా బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. దేశంలో అసమానతలు పోవాలన్న లక్ష్యంతో ఒక సిద్ధాంతానికి నిబద్ధులై పోరాడుతున్న వారిని చంపడం అన్యాయమని దుయ్యబట్టారు. వచ్చే ఏడాదికల్లా నక్సల్ రహిత దేశంగా మారుస్తామని ప్రకటించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శీర్షాసనమేసినా ఆ పని చేయలేరని ఉద్ఘాటించారు. మోదీ ప్రభుత్వానికి దమ్ముంటే మావోయిస్టులను కాదు, ఈ దేశంలోని పేదరికం, నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు వంటి సమస్యలను నిర్మూలించాలి అని నారాయణ సవాల్ విసిరారు.

# దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు

**బీజేపీ నేతలకు సిగ్గుంటే కాళేశ్వరానికి జాతీయ హోదా తేవాలి: ఎమ్మెల్సీ కవిత**



**కవాడిగూడ, జూన్ 4:** రాష్ట్రంలో లక్షలాది ఎకరాలకు నీళ్లు ఇచ్చిన కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని తెలంగాణ జాగృతితోపాటు తెలంగాణ సమాజం సహించబోదని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని, నీళ్లు, నిధులు తీసుకురావడం కేసీఆర్ చేసిన తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌ది గట్టి గుండె కాబట్టే కాళేశ్వరం కట్టారని అన్నారు. ప్రాజెక్టుపై విచారణ చేపడుతున్నది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వాడాన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం నిరసన దీక్ష, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు గోదావరి జలాలను తరలించుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపమని లేఖ రాయడానికి ధైర్యం లేదా? అని నిలదీశారు. ఈ విషయమై వెంటనే అపెక్స్ కౌన్సిల్, కేంద్రానికి లేఖలు రాసి.. జలదోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏపీ సీఎం చంద్రబాబుపై ఆధారపడి ఉందని, అందుకే కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఏమీ మాట్లాడడం లేదని ధ్వజమెత్తారు.

## ఏడుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

**హైదరాబాద్, జూన్ 4:** రాష్ట్రంలో ఏడుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం ఉత్తర్వులిచ్చారు. శిఖా గోయల్‌ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా నియమించారు. చారుసిన్హాకు సీఐడీ అదనపు డీజీగా బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ సిటీ ఎస్‌బీ డీసీపీగా ఉన్న ఎస్.చైతన్యకుమార్‌ను సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీగా నియమించగా, ఆ పదవిలో ఉన్న పాటిల్ కాంతిలాల్ సుభాషను కొమురంభీం జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు.



# విజయోత్సవాల్లో ఘోర విషాదం!

## చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట..

**11మంది మృత్యువాత.. 33 మందికి గాయాలు'**

**ఐపీఎల్ విజేతలను చూసేందుకు బెంగళూరులో పోటెత్తిన అభిమానులు**

**గేట్లు తీయడంతో భారీగా తొక్కిసలాట.. మృతుల్లో నలుగురు మహిళలు**

**న్యాయ విచారణకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆదేశం**

**బెంగళూరు, జూన్ 4:** బెంగళూరులో బుధవారం తలపెట్టిన ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకల్లో ఘోర విషాదం సంభవించింది. పరిమితికి మించి వేలాదిగా క్రికెట్ యువ అభిమానులు పోటెత్తడంతో చిన్నస్వామి స్టేడియం గేట్ల వద్ద భారీగా తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 11 మంది మృత్యువాతపడ్డారు. 33మంది గాయపడ్డారు. బెంగళూరు జట్టు (రాయల్ చాలెంజర్స్ బెంగళూరు) 18 ఏళ్ల తర్వాత తొలిసారి ఐపీఎల్ కప్‌ను గెలుచుకుంది. ఈ సందర్భంగా బెంగళూరులో పలు కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆర్‌సీబీ క్రికెటర్లు సాయంత్రం 6గంటలకు స్టేడియానికి చేరుకుంటారని నిర్వాహకులు ప్రకటించారు. స్టేడియం సామర్థ్యం 30-40 వేలు. కానీ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, కెప్టెన్ రజత్ పటీదార్ సహా తమ అభిమాన ఆటగాళ్లను ప్రత్యక్షంగా చూసేందుకు మధ్యాహ్నం ఒంటి గంటకే లక్షమంది తరలివచ్చారని సమాచారం. మరో మూడు గంటల్లో ఇంకో లక్షమంది అక్కడకు చేరుకున్నారు. వారిని నిర్వాహకులు, పోలీసులు అదుపు చేయలేకపోయారు. దీంతో తొక్కసలాట చోటుచేసుకుంది. కార్యక్రమ వివరాలను ముందుగా అందించకపోవడం, అభిమానులకు నిర్దిష్ట మార్గదర్శకాలు జారీ కాకపోవడంతో ఈ దారుణం చోటుచేసుకుందని సమాచారం. మృతులలో నలుగురు మహిళలు, ఆరుగురు పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు.

**స్టేడియం కాదు.. జన సంద్రమే..**

షెడ్యూల్ ప్రకారం బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అహ్మదాబాద్ నుంచి ఆర్‌సీబీ క్రికెటర్లు బెంగళూరు చేరుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు స్టేడియం సమీపంలోని విధానసౌధ తూర్పు ద్వారం వద్ద ఐపీఎల్ విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం సన్మానం ఏర్పాటు చేసింది. అక్కడికి వేలాదిమంది వెళ్లారు. మరోవైపు, చిన్నస్వామి స్టేడియం చుట్టూ ఎటుచూసినా రెండు కిలోమీటర్ల మేర ఇసుకేస్తే రాలనంతమంది జనం కనిపించారు. వీరందరూ సాయంత్రం నాలుగు గంటలు దాటిన తర్వాత స్టేడియం గేట్ల వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ ఉన్న వారి సంఖ్య లక్ష దాటిందని సమాచారం. అయితే, నిర్వాహకులు ఇదేం పట్టించుకోకుండా ఒక్కసారిగా 3, 12, 18, 19, 20 నంబరు గేట్లన్నింటినీ తెరిచారు. అంతే...వేలాదిమంది దూసుకుపోయారు. ఈ క్రమంలో చాలామంది కిందపడ్డారు.



వారిని తొక్కుకుంటూ మిగతావారు ముందుకెళ్లారు. పెద్ద ఎత్తున పోలీసు బలగాలు అక్కడికి చేరుకుని లాఠీచార్జి చేశాయి. కిందపడినవారికి సహాయక చర్యలు ప్రారంభించాయి. భారీగా జనం నిండిపోవడంతో అంబులెన్స్‌లు వారిని దాటుకుని సకాలంలో చేరుకోలేకపోయాయి. దీంతో గాయపడినవారిని చేతులపై ఎత్తుకుని సమీపంలోని వైదేహి ఆస్పత్రి వైపు పోలీసులు పరుగులు తీశారు. ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగానే నలుగురు మృతి చెందారు. శివాజీ నగర్‌లోని బౌరింగ్ ఆసుపత్రికి తరలించిన 24మందిలో ఏడుగురు మృతి చెందారు.

## మానసిక రోగి మృతికి బాధ్యులెవరు?

**ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్‌పాయిజన్ బాధాకరం**

**వృద్ధ రైతును పోలీసు గెంటేయడం అమానుషం**

**చివరికి కోడెలకు ఆహారం పెట్టలేని దుస్థితి: హరీశ్**



**హైదరాబాద్/నర్సాపూర్, జూన్ 4:** మానసికవైద్యం పొందేందుకు ఆస్పత్రిలో చేరిన రోగులకు నాణ్యమైన భోజనంపెట్టలేని దిక్కుమాలిన స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఒకేసారి 70మంది ఫుడ్ పాయిజన్‌కు గురికావడం, అందులో ఒకరు మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఫుడ్‌పాయిజన్ వల్ల మానసిక రోగి మృతికి బాధ్యులెవరు? ఆరోగ్యశాఖకు పట్టింపులేదా? అని బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ప్రశ్నించారు. అలాగే,ఖానాపూర్‌లో తమ సమస్య చెప్పుకొనేందుకు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లిన వృద్ధ రైతుపట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుపై చేయిచేసుకున్న పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. మెదక్ జిల్లా నర్సాపూర్ హరీశ్ మీడియాతో మాట్లాడుతూ వేములవాడ ఆలయ కోడెలకు కనీసం ఆహారం కూడా పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రభుత్వం ఉందా? అని మండిపడ్డారు. రోజూ కోడెలు చనిపోతున్నా వాటిని కాపాడుకోలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందంటే పాలన ఏ విధంగా సాగుతుందో అర్థమవుతోందన్నారు.

# స్థానిక ఎన్నికలపై నేడు స్పష్టత!

## భూ భారతి చట్టంలో పలు సవరణలు

**రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ ఫీజు వసూలు,**

**సాదాబైనామా అంశాలపై మంత్రివర్గంలో చర్చ**

**ఉద్యోగులు, రైతాంగ సమస్యలపై తుది నిర్ణయం**

**కాళేశ్వరంపై విజిలెన్స్ కమిషన్ సిఫారసులపైనా..**



**హైదరాబాద్, జూన్ 4 :** రాష్ట్రంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనే దానిపై మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం.. స్థానిక ఎన్నికలు జూలైలో ఉంటాయనే ప్రచారం జరుగుతోంది. క్యాబినెట్‌లో ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు ఉద్యోగులు లేవనెత్తిన అంశాలు, వ్యవసాయ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా అంశాలపైనా చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ఉద్యోగుల డీఏలు, ఆర్థికేతర అంశాల పరిష్కారంపై ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చింది. ఈ అంశంపై క్యాబినెట్ భేటీలో చర్చించి నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. ఇక రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ భారతి చట్టంలో పలు సవరణలు చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. మొత్తంగా క్యాబినెట్ భేటీలో కీలక అంశాలు ఎజెండాగా ఉండనున్నాయి. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మంత్రిమండలి కీలక చర్చ జరపనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అ?ధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గ్రామపంచాయతీలతోపాటు ఆ తరువాత వరుసగా మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, కొన్ని మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. వీటిలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరికే ముగియగా.. అప్పటి నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోంది. సర్పంచ్‌లు లేకపోవడంతో పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు దాదాపు రూ. 1,600 కోట్ల వరకు నిలిచిపోయాయి. రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహించిన ప్రభుత్వం.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, దాని ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. సర్వే వివరాలు వచ్చిన తరువాత స్థానిక సంస్థల్లోనే కాకుండా విద్య, ఉపాధి అవకాశాల్లోనూ 42 శాతం ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేసి.. ఈ రెండు బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించింది. అయితే ఈ బిల్లులు అమల్లోకి రావాలంటే పార్లమెంటు ఉభయసభలు ఆమోదం తెలపాల్సి ఉంది. కానీ, రిజర్వేషన్లు 50 శాతం మించకూడదంటూ సుప్రీంకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. వాటిని అ?ధిగమించాలంటే కేంద్రం పార్లమెంటులో ఆమోదించాల్సి ఉంది. ఆ తరువాత వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది.

## స్వదేశీ ఆయుధాలతో సత్తా చాటాం

**కేంద్ర మంత్రివర్గ భేటీలో ప్రధాని మోదీ వెల్లడి**

**సిందూర్‌పై రక్షణ శాఖ ప్రజెంటేషన్**



**న్యూఢిల్లీ, జూన్ 4:** మన దేశీయంగా అభివృద్ధి చేసిన ఆయుధాలతో ఆపరేషన్ సిందూర్‌లో సత్తా చాటామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కాలానుగుణంగా యుద్ధ తంత్రాలు మారుతూ వస్తున్నాయని.. ఇక ముందు భారత్‌లో 'మేకిన్ ఇండియా' ఆయుధాలు, వ్యవస్థలకే ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీ నేతృత్వంలో మూడున్నర గంటల పాటు కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత మంత్రులతో భేటీ ఇదే తొలిసారి కూడా. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల సమయంలో భారత్ చూపిన సత్తాపై ఈ భేటీలో ఒక ప్రజెంటేషన్ ఇచ్చినట్టు సమాచారం. మన రక్షణ శాఖ చెప్పినదానికంటే ఎక్కువగా నష్టం జరిగినట్టుగా పాకిస్థాన్ స్వయంగా బయటపెట్టిన అంశాన్ని కూడా ఇందులో ప్రస్తావించినట్టు తెలిసింది. ఇక ప్రధాని మోదీ నేతృత్వంలో మూడోసారి సర్కారు ఏర్పాటై ఈ నెల 9వ తేదీకి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో.. వివిధ మంత్రిత్వ శాఖలు సాధించిన విజయాలపై మరో ప్రజెంటేషన్ కూడా ఇచ్చినట్టు సమాచారం. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ, జలశక్తి శాఖ విజన్ 2047 ప్రణాళికలను వివరించినట్టు తెలిసింది. మరోవైపు దేశంలో ఏటేటా పెరిగిపోతున్న ఊబకాయం సమస్య, ఆరోగ్యకర జీవన శైలిని అనుసరించాల్సిన అవసరంపై ఆరోగ్య శాఖ ప్రజెంటేషన్ ఇచ్చినట్టు సమాచారం.

# ఇందిరమ్మ మోడల్ హౌస్‌కు మోక్షం..

## స్లాబ్ పనులను ప్రారంభించిన ఎంపీడీవో క్రాంతి..





**తొవ్వ ,కేసముద్రం ,జూన్ 04:** కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు మోక్షం లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకంలో భాగంగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నేపథ్యంలో ముందుగా ప్రతి మండలంలో రూ.5 లక్షల వ్యయంతో మోడల్ హౌస్ నిర్మించి లబ్ధిదారులకు ఈ విధంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం నిర్మించుకోవాలని ప్రదర్శించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులు వివిధ కారణాల జాప్యం చేస్తుండడంతో ఈ నేపథ్యంలో ఈనెల 3న మంగళవారం తొవ్వ దినపత్రికలో 'ఇందిరమ్మ ఇళ్లకు ఇక్కట్లు' నత్త నడకన మోడల్ హౌస్ నిర్మాణ పనులు.. ఐదు నెలలు కావస్తున్న పూర్తికాని వైనం.. అనే శీర్షికతో ప్రత్యేక కథనం ప్రచురించడంతో అధికారులు స్పందించడంతో స్లాబ్ దశలో అసంపూర్తిగా ఉన్న మోడల్ హౌస్ నిర్మాణ స్లాబ్ పనులను బుధవారం ఎంపీడీవో క్రాంతి కొబ్బరికాయ కొట్టి స్లాపు పైకప్పు పనులను ప్రారంభించారు. ఈ మేరకు మరి కొద్ది రోజుల్లోనే మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రూ.5 లక్షల బడ్జెట్లో ఇల్లు నిర్మించుకునేందుకు అనువుగా రూపొందించి చూపిస్తామన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కలెక్టర్ నుండి అప్రూవల్స్ రాగానే లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరిప్రసాద్, హౌసింగ్ ఏఈలు లాల్ సింగ్, అభినయ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పవన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బలరాం నాయక్ శుభాకాంక్షల వెల్లువ..



**తొవ్వ,కేసముద్రం, జూన్ 04:** మహబూబాబాద్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులుగా ప్రజల ఆశీర్వాదంతో, అఖండ మెజార్టీతో గెలిచి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోరిక బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పూల బొకేలు ,ఇచ్చి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గూగులోత్ వంశీ నాయక్,షేక్ రియాజ్ అన్సారి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ్ రెడ్డి,ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ జెడ్పిటిసిలు హెచ్ వెంకటేశ్వర్లు,బండారు వెంకన్న, ఆర్టీఏ మెంబర్ రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, గుగులోత్ దస్రు నాయక్,మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి,జూలకంటి సీతారాం రెడ్డి,నూనావత్ రమేష్ నాయక్,రాము గౌడ్,బానోత్ వెంకన్న,చిదురాల వసంత్ రావు,వేముల శ్రీనివాస్ రెడ్డి, గుజ్జునూరి బాబురావు,నెల్లికుదురు మండలాధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ వంశీ నాయక్,షేక్ రియాజ్ అన్సారి,మాలోత్ అరుణ్ నాయక్,భాస్కర్, తుల ప్రణయ్, ఫరూక్, హస్సేన్,భరత్,రషీద్ ఖాన్,సతీష్, అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో కొమ్ము రాజేందర్ కు డాక్టర్ రేట్




**తొవ్వ, కేసముద్రం, జూన్ 04:**
జేఎన్టీయూ హైదరాబాద్ నందు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో " ఎఫెక్ట్ ఆఫ్ అక్యూట్ మారథాన్ రన్నింగ్ ఆన్ ద అప్పర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ స్టేటస్ అండ్ లంగ్ ఫంక్షన్ స్టేటస్ అమాంగ్ ది రిక్రియేషనల్ రన్నర్స్", అనే పరిశోధన గ్రంథాన్ని డాక్టర్ కె.వి రాజశేఖర్ సూపర్వైజర్ సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ మరియు రిటైర్డ్ ప్రొఫెసర్ యార్లగడ్డ గోపికృష్ణ జెఎన్టియు హైదరాబాద్, పర్యవేక్షణలో మరియు ఎక్స్టర్నల్ ఎగ్జామినేర్ డాక్టర్ జి వాసంతి సెంట్రల్ యూనివర్సిటీ పుదుచ్చేరి సమక్షంలో సమర్పించినం దుకు, డాక్టరేట్ అవార్డ్, జూన్ మూడవ తేదీన జేఎన్టీయూ 13వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ మరియు వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని నా రీసెర్చ్ కు సహకరించిన గైడ్ డాక్టర్ రాజశేఖర్‌కి, కోగైడ్ డాక్టర్ యార్లగడ్డ గోపికృష్ణ కి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి మరియు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులు భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: జూన్ 04**



రైతులు భూసమస్యల పరిష్కారానికి నిర్వహించే భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగారం, చిత్తపురం గ్రామాలలో రెండవ రోజు సదస్సులు నిర్వహించారు, నాగారంలో కొనసాగుతున్న భూభారతి సదస్సులో కలెక్టర్ పాల్గొని రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకొని వారు ఇచ్చిన సందేహాలను, దారకాస్తులను స్వీకరించి సదస్సుల అనంతరం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పరిష్కారం చేస్తామని అన్నారు. రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించడానికే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తుందని అన్నారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రెండవరోజు సదస్సులు రెండు గ్రామాలలో రైతుల ద్వారా నాగారంలో 15, చిత్తపురంలో 2 ఆర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ పల్లవి, రెవెన్యూ అధికారులు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, నాగేష్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదవారికి న్యాయం

**తొవ్వ ,సంస్థాన్ నారాయణపూర్ ,జూన్ 03:**

సంస్థాన్ నారాయణపురం మండలంలోని వావిల్లపల్లి గ్రామానికి చెందిన పేద, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద మంజూరు పత్రాలను బాలాజీ గార్డెన్ గుడిమల్కాపురంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారుల చేతుల్లోకి పత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు శ్రీరాముల రవి



కూడా స్వయంగా లబ్ధిదారులకు పత్రాలు అందించారు. రేవంత్ రెడ్డి సర్కార్ లో ప్రతి పేదవాడు సంతోషంగా ఉన్నారు అని, నిజమైనా పేదవానికి సామాజిక న్యాయం జరుగుతుంది అని పేర్కొన్నారు.అలాగే మండల కాంగ్రెస్ నాయకులు,మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.వెంకటేశం,గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు చింతకాయల జంగయ్య గారు, గంట అశోక్, నారగోని కృష్ణ, చింతకాయల ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలి.**

**పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు.**



**తొవ్వ ,ప్రతినిధి జూన్ 03:**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ గారికి పలు సమస్యలతో కూడిన పిడిఎస్యు జిల్లా ప్రతినిధి బృందం నెంబర్వన్ ఇవ్వడం జరిగింది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల సంఘం పిడిఎస్యు వినతిపత్రం అందించిన అనంతరం పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అద్వానంగా ఉన్నది బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగుతున్నది తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. విద్యార్థులు లేరనే సాకుతో మూసివేత కు గురవుతున్న పాఠశాలలకు లోతైన పరిశీలన చేసి మూసివేత గురికాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మరోపక్క ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలిశాయనీ తమ ఇష్టానుసారం ఫీజులు దండుకుంటూ అంగు ఆర్భాటాలు చూపించే విధంగా పాంప్లెట్లు పట్టుకొని గ్రామాలపై దండయాత్ర వలె అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగిస్తున్నారనీ కానీ ఉన్నత అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఉన్నత అధికారులు ఫీజుల దోపిడిని నియంత్రించి కార్పొరేటు ప్రైవేటు అనుమతులేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ రకాలుగా టై బెల్టు బుక్స్ పేరుతో వసూలు చేస్తున్న జీరో దందాను నిలవరించాలని పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లల తల్లిదండ్రులను అధిక భారం నుండి బయటపడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్ టౌన్ నాయకుడు శేఖర్ దీపక్ సుందర్ ఆసిఫ్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనాలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగ రెడ్డి**



**తొవ్వ , మంచాల ప్రతినిధి,జూన్ 04:**
ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంచాల మండలానికి చెందిన 93 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయాలకు అతీతంగా ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి గుండెమోని జయమ్మ బైరిక రమాకాంత్ రెడ్డి ప్రేమాకర్ రెడ్డి చీమల జంగయ్య యాదవ్ ఎడమ నరేందర్ రెడ్డి జెనిగే వెంకటేష్ కావలి శ్రీనివాస్ మిద్దె శ్రీనివాస్ గౌడ్ కారింగుజంగయ్యగౌడ్ ముచ్చర్ల వెంకటేష్ మహేందర్ పెర్క మూర్తి పల్లాటి జయానందం ఎర్పుల రాజు బాలు నాయక్ గజ్జిఐలయ్య గుడ్డిమల్ల చంద్రయ్య బద్దుల బాలయ్య మార సురేష్ లొంగారి మల్లేష్ కందకట్ల జైపాల్ రెడ్డి కిషన్ నాయక్ వస్పరి కుమార్ కసరమోని రాజేష్ పాండాల శ్రీనివాస్ చేతల్ల సతీష్ రాచకొండ సురేష్ రావుల భాషయ్య కంబాలపల్లి బుగ్గరాములు దాసరమోని అశోక్ పూజరి ప్రభాకర్ నవీన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసిన వనం హర్షిని చంద్రశేఖర్

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 04**



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ మీనాక్షి నటరాజన్ ను బుధవారం క మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్ గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో యువజన కాంగ్రెస్ లో పని చేసిన వాళ్లకు నామినేటెడ్ పదవులలో అవకాశాలు ఇవ్వాలని వారిని కోరడం జరిగింది.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం..

**రైతులు విత్తన కంపెనీల మీద ఆధారపడకుండా ఉండాలి**

**ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

**తొవ్వ,కేసముద్రం,జూన్ 04:** నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలోభాగంగా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు తయారు చేసినటువంటి, వరి మరియు పెసర మూల విత్తనాల కిట్లను, కేసముద్రం మండలంలోని 15 రెవెన్యూ గ్రామాల రైతులకు, ప్రతి రెవిన్యూ గ్రామం నుంచి ముగ్గురు అభ్యుదయ రైతులకు ప్రతి రెవెన్యూ గ్రామానికి రెండు వరి మరియు ఒక పెసర మిని కిట్లను, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి .వెంకన్న అధ్యక్షతన కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి చేతుల మీదుగా పంపిణీచేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు తయారు చేసినటువంటి, నాణ్యమైన వరి మరియు పెసర విత్తనాలను, అభ్యుదయ రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఇటువంటి విత్తనాలను గ్రామస్థాయిలో అభ్యుదయ రైతులు శాస్త్రవేత్తల సలహా సూచనలతో ఉత్పత్తి చేసి గ్రామంలో ఉన్న రైతులకు పంపిణీ చేసి వచ్చే సీజన్లో తక్కువ ఖర్చుతో విత్తనాలను సరఫరా చేయాలని సూచించారు. దీనివలన విత్తన ఖర్చులు తగ్గి రైతుకు మంచి నాణ్యమైన దిగుబడులు వచ్చి,నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా రైతులు విత్తన కంపెనీల మీద ఆధారపడకుండా వారి యొక్క విత్తనాలను వారి గ్రామంలోని స్వతహాగా తయారు చేసుకోవాలని కోరారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ కేసముద్రం మండలానికి 15 రెవెన్యూ గ్రామాలకు గాను 30 వరి కిట్లను, 15 పెసర కిట్లను అభ్యుదయ రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. విత్తనం వేసినప్పటినుంచి పంట చేతికి వచ్చే వరకు విత్తన ఉత్పత్తి చేసే ప్రక్రియలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేసముద్రం ధన్నసరి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, సొల్లేటి జయపాల్ రెడ్డి, బండారు వెంకన్న, కదిరే సురేందర్ గుగులోతు దస్రు నాయక్ , పూకంటి సారంగ రెడ్డి,లక్కాకుల సత్యనారాయణ, సపావట్ వీరన్న వివిధ గ్రామాల అభ్యుదయ రైతులు,కేసముద్రం మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, డి రాజేందర్, శ్రీనివాస్, సాయిచరణ్ ,రవి వర్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఎల్లంకి లక్ష్మీనారాయణ ఆశయాలను సాధిస్తాం

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్**





**తొవ్వ,గార్ల జూన్ 04** సిపిఐ సీనియర్ నాయకులు అమర జీవి ఉద్యమ నేత కామ్రేడ్ ఎల్లంకి లక్ష్మీనారాయణ నాలుగో వర్ధంతి సందర్భంగా లక్ష్మీనారాయణ స్మారక స్థూపం వద్ద సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు కట్టబోయిన బిక్షమయ్య జండా ఆవిష్కరణ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాంపురం ప్రాంతంలో ఏ కష్టం వచ్చినా ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజల పక్షాన నిలబడి ప్రజల హృదయాలను గెలిచుకున్న నాయకుడు కామ్రేడ్ ఎల్లంకి లక్ష్మీనారాయణ అని అన్నారు. పదవుల కోసం ఆరాటపడుతున్న ఈ రోజుల్లో కమ్యూనిస్టు పార్టీల్లో క్రియాశీలక నాయకునిగా పని చేశాడు. ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమంలో కామ్రేడ్ ఎల్లంకి లక్ష్మీనారాయణ పాత్ర మరువలేనిది అని అన్నారు. ఈ ప్రాంతం ప్రధాన సమస్య అయినటువంటి పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ఆయన ఉన్నంతకాలం నిరంతరం పాకాల ఏటిపై అనేక ఉద్యమాలు నిర్వహించడంలో ముందున్నాడని అన్నారు గార్ల నుండి మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేయడంలో పాకాల ఏటి వద్ద నిరాహార దీక్షలో అనేక కార్యక్రమాలు దగ్గరుండి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాడని అన్నారు. పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం సాధించుకున్నప్పుడే కామ్రేడ్ ఎల్లంకి లక్ష్మీనారాయణకు మనమిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఆయన ఇప్పటికీ ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేష్, పోతుల నరసింహారావు, మాగంలోకేష్ దార్ల నాగేష్ ఉపెందర్ రెడ్డి,పిచ్చయ్య, రంగయ్య, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, బిక్షం, రాంబాబు, సదరంజన్, సంతోష్, తేజ, నరేందర్, లలిత,లక్ష్మీ .కుటుంబ సభ్యులు ఎల్లంకి సరిత ఎల్లంకి సాయి ఎల్లంకి లాలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో మీ పిల్లలను చేర్చి మోసపోవద్దు

**వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు**




**యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జూన్ 04** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో మీ పిల్లల్ని చేర్చి మోసపోవద్దు అన్నారు. గతంలో హడావుడిగా ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల ప్రారంభించి వందల సంఖ్యలో అడ్మిషన్లు తీసుకొని పేద మధ్యతరగతి తల్లిదండ్రులను మోసం చేసిన పరిస్థితి ఉందన్నారు. ఈ సంవత్సరం ఎలాంటి పర్మిషన్ లేకుండా బహిరంగంగా ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్ వర్క్ ప్రారంభించి అడ్మిషన్లు తీసుకుంటున్నా జిల్లా విద్యాధికారి స్పందించడం లేదన్నారు .గతంలో ఉన్న జిల్లా విద్యాధికారి శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలపై కేసు నమోదు చేసి ఆ పాఠశాలను సీజ్ చేయడం జరిగింది అన్నారు . ప్రస్తుతం ఉన్న జిల్లా విద్యాధికారి వచ్చిన తర్వాత చైతన్య పాఠశాలపై ఎస్ఎఫ్ఐగా ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని మాటలు చెప్పి దాటివేస్తున్న పరిస్థితి ఉంది అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వలిగొండ మండలంలో ఉన్న చైతన్య పాఠశాలల తో పాటు జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బడుల ద్వారా పేద మధ్య తరగతుల విద్యార్థులను అభివృద్ధి చేస్తాం అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం చెప్తా ఉంటే మరోవైపు బడిబాట ద్వారా ఉపాధ్యాయులు అడ్మిషన్ వర్క్ చేస్తా ఉంటే జిల్లా విద్యాధికారి ప్రైవేటు పాఠశాలల తొత్తుగా మారడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే జిల్లావ్యాప్తంగా అనుమతులు లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎస్ఎఫ్ఐ గా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలో ఉద్యమాలు నిర్వహించి శ్రీ చైతన్య పాఠశాలతో పాటు జిల్లా వ్యాప్తంగా అనుమతులు పాఠశాలలు చర్యలు వరకు పోరాటాల నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పట్టణ కార్యదర్శి సాయి మండల కమిటీ సభ్యులు ప్రణీత్ ,మణికంఠ రెడ్డి, ఏసోప్, బంటి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: జూన్ 04**

రామన్నపేట లోతుకుంట క్రీడా మైదానంలో గత 20 రోజుల నుంచి నిర్వహించిన గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు బుధవారం ఫైనల్ మ్యాచ్ జరిగింది .మ్యాచ్ లో ఉత్త టూరు టీం విన్నర్స్ గా ట్రోఫీని గెలుచుకొని 50 వేల ప్రైజ్ మనీని కైవసం చేసుకుంది. రన్నర్అప్ గా రామన్నపేటకు చెందిన స్పాట్టర్న్ టీం ద్వితీయ బహుమతి గెలుచుకొని 25 వేల ప్రైజ్ మనీని కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గరిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ పాల్గొని మరియు ప్రైజ్ మనీని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రికెట్ అభిమానులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కారం

**మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి మంచాల తహసీల్దార్ వెంకట ప్రసాద్**



**తొవ్వ ,మంచాల, జూన్ 04:** మంచాల మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి గ్రామంలో.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు.కార్యక్రమంలో భాగంగాదాధ్‌పల్లి.గ్రామంలో నిర్వహించిన.భూ భారతి చట్టం రెవెన్యూ.సదస్సులో ముక్య అధితిగా పాల్గొన్నమంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్.వెదిరే హన్మంత్ రెడ్డి మంచాల మండలం తహసీల్దార్ వెంకట ప్రసాద్ పాల్గొని. రైతుల సమస్యలు.తెలుసు కొని.రైతులనుండి.దరఖాస్తులు.స్వీకరించారు. ఈ.సందర్భంగా.ఛైర్మెన్.హన్మ ంత్ రెడ్డి మాట్లాడుతూ.గత బి అర్ ఎస్ ప్రభుత్వంధరణి పోర్టల్ పేరుతో రైతుల రికార్డులు తారుమారు చేసి. రైతులను నానఇబ్బందులకు గురి చేశారుఅన్నారు.చాలా.మంది.రైతులకు రికార్డులు సక్రమంగా లేవు అని షాక్ తో ఎప్పట్టి వరకు పట్టాదారు పాస్ బుక్ లు ఇవ్వలేదు అన్నారు అలాంటి.రైతులకు.న్యాయం.చేయటానికే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుంది అన్నారు భూములు సాగు.చేసుకుంటూ జీవనం సాగిస్తున్న.ప్రతి రైతుకున్యాయంచేస్తాం.రైతుల భూ రికార్డులు భూ భారతిచట్టం లో.సక్రమంగా అన్‌లైన్‌చేస్తాం.అన్నారు. రైతులు.వ్యవసాయం చేసుకునే.భూములో.రికార్డులో.సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో మంచాల సహకార బ్యాంక్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ యాదవ్ మాజీ ఎంపీటీసీ ల కావాలి శ్రీనివాస్ ముదిరాజ్ ఎడ్మ.నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ ల నర్సింగ్. వెంకటస్వామి గౌడ్ బైరిక రమాకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ దాధ్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగ్ శేఖర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండలం అధ్యక్షుడ ముచర్ల. వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింగ్ వెంకట రమణ గౌడ్ పాలకుర్ల. శేఖర్ గౌడ్ నేనావత్.రాజు నాయక్ చెరుకూరి జంగయ్య నేనవాత్ శ్రీనివాస్ నాయక్ నర్సింగ్ రావు లొంగరి.మల్లేష్ మాధగోని జంగయ్య గౌడ్ కె .మునిరాజ్ నాయక్ రెవెన్యూ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## మునిపంపుల గ్రామాభివృద్ధిలో కామ్రేడ్ యాదమ్మ పాత్ర మరువలేనిది

**సిపిఎం మండల కార్యదర్శి బోడుపల్లి వెంకటేశం**




**యాదాద్రి జిల్లా: రామన్నపేట :తోవ్వ ప్రతినిధి :జూన్ 04**

రామన్నపేట మండలం మునిపంపుల గ్రామ అభివృద్ధిలో మాజీ ఎంపీటీసీ గోకారం యాదమ్మ కృషి మరువరానిదని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. బుధవారం గ్రామ సిపిఎం నాయకురాలు, మాజీ ఎంపీటీసీ గోకారం యాదమ్మ 9వ వర్ధంతి సందర్భంగా స్మారక స్తూపం వద్ద పార్టీ గ్రామ నాయకులతో కలసి జోహార్లు అర్పించిన అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం చేసే పోరాటాల్లో చురుకుగా పాల్గొని మహిళలను చైతన్యం చేయడంలో యాదమ్మ పాత్ర కీలకం, లక్ష్మాపురం నుండి మునిపంపులకు ఏటీ కాల్వ కోసం పోరాడి ఫలితం సాధించడం జరిగిందన్నారు. ఎంపీటీసీగా గ్రామాభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని యాదమ్మ మరణం సిపిఎం ప్రజా పోరాటలకు తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో కుమారులు గోకారం రవి, ప్రభాకర్,సిపిఎం గ్రామ శాఖ నాయకులు తాళ్లపల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, తొలుపునూరి చంద్రశేఖర్, గునుగుంట్ల సత్తయ్య, ఎండీ మైనొద్దీన్, భూడిద బిక్షం, జంపాల ఉమాపతి, గంటెపాక శివ కుమార్, బత్తిని సందీప్,పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సులు సద్వినియోగం చేసుకోండి

**-అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ)వీర బ్రహ్మ చారి.**



**బయ్యారం,తోవ్వ,జూన్ 4:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియో గం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వీర బ్రహ్మ చారి అన్నారు. బయ్యారం మండ లంలో గౌరారంలో బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మ చారి సందర్శించి పరిశీలిం చారు.ఈ సందర్భంగా అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసు కోవడంతో పాటు రైతులతో మాట్లాడారు.రైతులు సదస్సులను సద్విని యోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు.అనంతరం రైతుల నుండి వినతులు స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్ సిహెచ్. నాగరాజు తెలిపారు. అదేవిదంగా కొమ్మవరం-22,గౌరారం-2,దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్,ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ, పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ రావి నారాయణరెడ్డి జయంతి



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: జూన్ 04**

రామన్న మండల కేంద్రంలో కామ్రేడ్ రవి నారాయణ రెడ్డి 118 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ చరిత్ర మనకు బోధిస్తుంది. సంస్కృతి మనలను ఏకం చేస్తుంది .పోరాటమే మన భవిష్యత్తును నిర్మిస్తుంది. అందుకే పోరాటం ఒకరోజు ఫలితం కోసం కారాదు శాశ్వత స్వేచ్ఛ కోసమే ఉండాలి అన్న నినాదాన్ని దోపిడీ పీడనులపై 80 ఏళ్ల క్రితమే తెలంగాణ రైతాంగాన్ని ఐక్యం చేసి విముక్తి మార్గాన్ని చూపిన సేనాని రావి నారాయణరెడ్డి. ఆయన పోరాట స్ఫూర్తితో సాదాసీదా కూలి జనం ఒక్కటై నిజాం రాజు పై చేసిన పోరాటంతో భూస్వాములు పట్టణాలకు పోయారు జాగీర్దారులు విధానం రద్దు అయిందిఊసాముల భూ కేంద్రీకరణ రద్దయింది అన్నింటికీ మించి తెలంగాణ రైతు బిడ్డలకు ఆత్మగౌరవంతో కూడిన స్వేచ్ఛ లభించింది. ఐక్క రైతు సాయుధ రైతాంగ పోరాటం తెలంగాణలో ప్రజారాజ్యం ఏర్పాటుకు దారి చూపింది అనేక రక్షణ హామీలు అమల్లోకి వచ్చాయి కానీ భారత యూనియన్ లో విలీనమైన 20 ఏళ్లలోనే మళ్లీ విపక్షం రూపం మారింది. దోపిడీ విధానం మారింది. దీనితో కడుపు మండి విద్యార్థి యువకులు మా ఉద్యోగాలు మాకు కావాలంటే మళ్లీ తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచారు అనేక వందల ప్రాణాలు పొయ్యాయి ఉద్యమం తర్వాత రాష్ట్రం రాలేదు కానీ మళ్ళీ అనేక హామీలు నిధులు రక్షణలు వచ్చాయి 20 ఏళ్లు గడిచిన సరికి మళ్లీ తెలంగాణలో అసంతృప్తి ఆందోళనలే నీళ్లు నిధులు నియమాపకాలు కోసం ప్రత్యేక రాష్ట్రం ఈ మారు అజెండా అయింది ఎటికేలీలకు 2014 జూన్ రెండవ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించింది అన్ని సమస్యలకు ఒక్క పరిష్కారం ఉన్నట్టుగా తెలంగాణ శకం ప్రారంభం అప్పటికి ఒక దశాబ్దం గడిచిపోయింది నీళ్లు నిధులు నియమాకాలు ఇంకా జనం ఆశించిన లక్ష్యాలు సాకారం కాలేదు పలు చోట్ల లక్ష్యాలు దారి తప్పిపోయాయి అందుకు కారణం అన్నింటి మితిమీరిన రాజకీయ చోప్యం తెలంగాణ ఏం కావాలన్నా దశ నిర్దేశాలలో నెలకొన్న అయోమయం అందుకే చరిత్ర మంచి పాటలు నేర్చుకుంటుంది బలమైన భవిష్యత్తు నిర్మాణం రాబోతున్న అంశాన్ని మరోసారి రుజువుతున్ అందుకే అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి విధానంతో ఏర్పాటు రాష్ట్రంలో ఇంకా వెనుకబడిన ప్రాంతాలకు మరింత వెనుకబడితుంటే రాజకీయ బలం ఉన్న నాయకుల ప్రాంతాలకి నీళ్లు నిధులు పరుగులు పెడుతున్నాయి అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి అనే అంశం నినాదాన్ని మారిపోతుంది. ఈ రకమైన విధానం తెలంగాణకు ఏ విధంగానూ మంచిది కాదు అని అన్నాడు సొంత భూమిని భూమిలేని పేదలకు తన సొంత భూమిని పంచిన ఘనత రావి నారాయణరెడ్డి అని జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతు ,వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య ,రచ్చ యాదగిరి, గంగాపురం మల్లమ్మ, సిహెచ్ మల్లేశం ,ఊటుకూరి కృష్ణ, పర్స సుదర్శన్ ,కళ్యాణ్, యాదయ్య, మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## తహసిల్దార్ చందా. నరేష్



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 04**

భూ సమస్యలు ఉన్న రైతులు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ చందా. నరేష్ రైతులకు సూచించారు.. బుధవారం మండలంలోని ఆలేరు, నైనాల గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం - 2025, రెవెన్యూ గ్రామసభల నిర్వహణలో భాగంగా సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు, ఉపతహసిల్దార్ తరంగిణిలు మాట్లాడుతూ భూ సమస్యలు లేని గ్రామాలుగా చేయడమే లక్ష్యంగా భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావడం జరిగింది అన్నారు. గతంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నామన్నారు. ,మండలంలో రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, సదస్సులలో దరఖాస్తు ఫారాలాల్లో సమస్య స్థితిగతులను తెలుపుతూ పొందుపరచుటకు హెల్ప్ లైన్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాగా ఆలేరులో 32, నైనాలలో 29 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు ఈ సదస్సులో, ఆర్ఐ రామకృష్ణ, శేఖర్, రాజు, అనిల్, సరిత,ఉద్యోగులు తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పట్టాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం,తోవ్వ,జూన్ 4**



ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఇవ్వడం జరుగుతుందని,ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని హాయిగా ఉండండి అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాలులో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను తీసుకొని ఇండ్ల నిర్మాణాలను సత్వరమే చేపట్టి,నాలుగు విడతలుగా బిల్లులు పొందవచ్చని తెలిపారు. లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీ పరిధిలలో,గతంలో పైలట్ ప్రాజెక్టు కింద నామల పాడు గ్రామానికి 27 మందికి కలుపుకొని మొత్తం 400 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఇందిరమ్మ ఇళ్ళను ముందుండి నిర్మించుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి,తహశీల్దార్ నాగరాజు,మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఇందిరమ్మ కాంట్రాక్టర్ నారాయణ రెడ్డి,ఇతర అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతో దోపిడీని ప్రతిఘటిద్దాం

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 04:**



దేశవ్యాప్తంగా వివిధ రంగాల కార్మిక వర్గంపై సాగుతున్న దోపిడిని ఐక్య ఉద్యమాల ద్వారా ప్రతిఘటిద్దామని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం అన్నారు. టియుసిఐ మహబూబాబాద్ జిల్లా ప్రథమ మహాసభ తొర్రూర్ పట్టణంలో నేడు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు యూనియన్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, జక్కుల యాకయ్య అర్వపల్లి వెంకన్నలు అధ్యక్ష వర్గంగా వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సూర్య%శీ% మాట్లాడుతూ దేశంలో ఉన్న 45 కోట్ల మంది కార్మికులు తమ శ్రమ శక్తిని ఖర్చు చేస్తూ అభివృద్ధిని ఉత్పత్తులను పెంచుతుంటే దోపిడి పాలకవర్గాల సహాయంతో పెట్టుబడిదా రులు శ్రమ శక్తిని దోచుకుంటున్నారని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో తీర్పు ఇచ్చిన నేటి పాలక ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సైతం ఉల్లంఘిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కార్మిక ప్రజాక్షేత్రాలలో నిలదీయాలని పిలుపునిచ్చారు. కార్మికుల శ్రమ శక్తిని దోచుకోవటానికి నూతన లేబర్ కోడ్స్ బహుళ జాతి కంపెనీల దోపిడిని పెంచనున్నాయని ఆరోపించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న ఈ మహాసభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పాలకవర్గ పార్టీలు అమలు గాని హామీలను ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఆ మోసాలను ఎండగడుతూ వర్గ పోరాటాలలో పీడితులంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ కనీస వేతనాలు జీవోలను విడుదల చేయకుండా కాలయాపన చేయటం కార్మికవర్గానికి అపార నష్టం కలిగిస్తుందని ఆరోపించారు. టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంతి సూర్యం, ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య తోపాటు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముజంపల్లి వీరన్న, పాడియా బీకు, వేర్పుల మహేందర్, శ్రీరామ్ పుల్లయ్య, సిగ్గం వెంకన్న, వడ్లకొండ లక్ష్మయ్య, చింతా నవీన్ తదితరులు సందేశం ఇచ్చారు. మహాసభల ప్రారంభ సూచికంగా జెండాను జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి ఆవిష్కరించగా అమరవీరుల సంతాప తీర్మానాన్ని జిల్లా కార్యదర్శి బిల్లా కంతి సూర్యం ప్రతిపాదించగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. జిల్లాలోని 13 మండలాల నుండి మున్సిపల్ హమాలి మిల్ డ్రైవర్స్, గ్రామపంచాయతీ రిక్షా, భవన నిర్మాణ కార్మిక రంగ%శీ%, హెయిర్ బస్ డ్రైవర్స్, షాప్ వర్కర్స్ తదితర రంగాల కార్మికులు హాజరయ్యారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య డప్పు కళాకారులు ముందు డప్పు డాన్స్ తో ర్యాలీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ గాంధీ సెంటర్ వరకు ర్యాలీ తీసినారు.

## నాణ్యమైన విత్తనం లాభసాటి
# వ్యవసాయానికి సోపానం

**మండల వ్యవసాయ అధికారి ఎస్కే యాస్మిన్**

**వ్యవసాయ శాఖ, ఆచార్య జయశంకర్**

**విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విత్తన పంపిణీ**



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 04**

నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానమని మండల వ్యవసాయ అధికారి ఎస్కే యాస్మిన్ అన్నారు . బుధవారం మండలంలోని రైతు వేదిక భవనంలో వ్యవసాయ శాఖ, ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే నూతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలతో రైతన్నలు మోసపోకుండా ఉండేందుకే ఈ నూతన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామం నుంచి ఇద్దరు రైతులను ఎంపిక చేసి వరి, పెసర విత్తనాలను అందించడం జరిగిందన్నారు. ఈ విత్తన సాగు చేసే రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు సలహాలు పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వల్లంలప్రవీణ్, ఈ రవి. ప్రతిభ, రాంపల్లి చందన గౌడ్, రైతులు తదితరులున్నారు.,

# గ్రామాల్లో మిషన్ భగీరథ లీకేజీలు

**పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 04**

మండలంలోని గ్రామాల్లో త్రాగునీరు సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలతో రోడ్లన్నీ నీటితో గుంతల మయం అవుతూ ప్రజలు నడవడానికి వీలు లేకుండా పోతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని కాచికల్ గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డుపైనే లీకేజీ ఏర్పడి నెలలు గడుస్తున్న దానిని మరమ్మతు చేయకపోవడంతో వివిధ గ్రామాలకు వెళ్లే వివిధ వాహనాల్లో వెళ్లే ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు చిన్నపిల్లలు ఉండడంతో గుంతలో పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం అదేవిధంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో పైప్ లైన్ లీకేజీ తో కార్యాలయానికి వెళ్ళలేని దుస్థితి దాపరించింది సమస్యలను పరిష్కరించడంలో సంబంధిత అధికారులు అలసత్వం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండండి : ఎస్సై గడ్డం ఉమ

**తొవ్వ ప్రతినిధి**


సైబర్ నెరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని డోర్నకల్ ఎస్సై గడ్డం ఉమ అన్నారు. బుధవారం డోర్నకల్ మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. ఏదో ఆశ చూపుతూ లింకులు పంపి వాటిని ఓపెన్ చేయాలని నేరగాళ్లు ప్రేరేపిస్తు,బెదిరింపులకు గురిచేస్తు ఉంటారని అటువంటి సందర్భం వస్తే పోలీసులకు తెలియజేయాలని, బ్యాంక్, పోలీసు, జడ్జి పేర్లట్లో భయబ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు సైబర్ నేరగాళ్లు చేస్తున్నారని అలాంటి టెలికలర్ ఫోన్లకు స్పందించవద్దని అలని ఫోన్ వస్తే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఎవరు ఎంత బలవంతంగా ఓటిపి అడిగినా పంపవద్దని ఓటిపి పంపితే మోసపోయినట్టేనని ఆమే అన్నారు.





# కన్నప్ప అద్భుతంగా ఉంటుంది

మంచు విష్ణు కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలని అన్నారు. అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. మా 'కన్నప్ప' ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఎన్నో అద్భుతమైన కథలు ఇంకా ఉన్నాయి. అవి కార్యరూపం దాల్చే విషయమై బాలీవుడ్ స్టార్స్‌తో ఇప్పటికే చర్చలు కొనసాగిస్తున్నాం అని మంచు విష్ణు అన్నారు. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు. దర్శక-నిర్మాతలు మూలాలకు వెళ్లి కథా రచనపై దృష్టిపెట్టాలి. అప్పుడే అందులోని భావోద్వేగాలను కథలోకి తీసుకురాగలరు. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. అదే సమయంలో విజయాల రేటు మాత్రం అన్ని ఇండస్ట్రీల్లోనూ ఒకేలా ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీలను బాలీవుడ్‌కు వ్యతిరేకంగా చూపించడం సరైనది కాదని నా అభిప్రాయం అని అన్నారు.




## గుడి కావాలంటున్న ఊర్వశి రౌతేలా

వెండితెరపై హీట్ పుట్టించే ఊర్వశి రౌలేతా... ఆఫ్ స్క్రీన్ లో తన నోటి దురదతో వివాదాలు కోరి తెచ్చుకుంటుంది. మొన్నామధ్య తాను నటించిన సినిమా వందకోట్లు రాబట్టింది, కియార నటించిన సినిమా ఫ్లాప్ అయిందని కామెంట్స్ చేసింది. రోజు రోజుకి ఈ బ్యూటీకి పైత్యం పెరిగిపోతుందనే చెప్పాలి. తాజాగా మరోసారి అతిగా అనిపించే కామెంట్స్ చేసింది ఊర్వశి. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ' నార్త్ ఇండియాలో నా పేరు మీద ఒక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్నఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్ లో చిరు సీనియాతో ఎంట్రీ ఇచ్చి బ్యాక్ టు బ్యాక్ స్టార్ హీరోల సినిమాలతో నాకు ఫ్యాన్స్ వచ్చారు. నార్త్ లో లాగే నాకు సౌత్ లో కూడా నా ఫ్యాన్స్ గుడికట్టాలని కోరుతున్నాను' అని చెప్తోంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పైత్యం ఎక్కువైతే ఇంతే ఇలానే మాట్లాడుతారని బాలీవుడ్ బ్యూటీపై నెటిజన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు.

## బంధం బలంగా ఉండాలంటే.. ఒంటరితనం రావద్దు

### రష్మిక హాట్ కామెంట్స్



ప్రజంట్ బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ లో బాగా వినిపిస్తున్న పేరు రష్మిక మందన. సక్సెస్‌లతో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ క్షణం తీరిక లేకుంగా వరుస షూటింగ్‌లతో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో క్రేజీ స్టార్‌గా మారిపోయిన రష్మిక.. ఆయుష్మాన్ ఖురానా తో 'థామా' అనే చిత్రంలో బిజీగా ఉంది. ఇది హారర్ మూవీ కావడంతో గత కొన్ని రోజుల నుంచి నైట్ షూట్ అంటూ తిరుగుతోంది. ఇక మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే. రౌడి హీరో విజయ్, రష్మిక ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారన్నే వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. చాలా సార్లు వీరిద్దరు మేము జస్ట్ ఫ్రెండ్ అని చెప్పిన.. ఏ వెకేషన్‌లకు వెళ్లినా ఇద్దరు కలిసే వెళతారు. ఇద్దరూ ఒకే చోట ఉంటారు.. కానీ వేర్వేరు ఫొటోలను షేర్ చేస్తుంటారు. అయితే తాజాగా రష్మిక రిలేషన్ షిప్ గురించి ఓ పోస్ట్ పెట్టింది.. రష్మిక కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆమెకు సంబంధించిన ప్రతి ఒక అప్ డేట్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'రిలేషన్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే పాటించాల్సిన రూల్ ఏంటో తెలుసా? ఎప్పుడూ ఏ క్షణం అయినా సరే ఒంటరిగా బాధపడే రోజు రాకుండా చూసుకోవాలి.. కష్టసుఖాల్లో ఇద్దరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయి విడవద్దు అనే రూల్ పెట్టుకుంటే చాలు' అని ఎక్కడో వచ్చిన ఓ పోస్ట్‌ను, తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అంతే కాదు 'ఈ రూల్‌ని నేను కూడా నేను కూడా అంగీకరిస్తున్నా.. ఒప్పుకుంటున్నా' అని రష్మిక రాసుకొచ్చింది.

## ఇది నాకు కఠినమైన సమయం

గత ఏడాది 'సూక్ష్మదర్శిని' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించారు మలయాళ నటి నజ్రియా. రీసెంట్‌గా ప్రకటించిన కేరళ రాష్ట్ర ప్రభుత్వ చలనచిత్ర అవార్డులలో ఆ సినిమాకు గాను ఉత్తమనటిగా అవార్డును కూడా గెలుచుకు న్నారామె. 'సూక్ష్మదర్శిని' తర్వాత నజ్రియా సినిమాలకూ, మీడియాకూ, చివరకు ఫోన్‌కి కూడా దూరంగా ఉన్నారు. దీంతో ఆమెపై మీడియాలో రకరకాల కామెంట్లు వస్తున్నాయి. తన భర్త ఫహాద్ ఫాజిల్‌తో ఆమె విడిపోయారంటూ కథనాలు కూడా వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో రీసెంట్‌గా నజ్రియా ఒక ఎమోషనల్ పోస్ట్‌ని తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'వ్యక్తిగత కారణాలవల్ల కొంతకాలంగా అందరికీ దూరంగా ఉంటున్నా. నా గురించి తెలుసుకోవడం కోసం ప్రయత్నించిన అందరికీ ధన్యవాదాలు. వాళ్ల ఫోన్లు కూడా నేను లిఫ్ట్ చేయలేదు. చాలామంది నిర్మాతలు నా డేట్స్ కోసం ట్రై చేశారు. నేను స్పందించలేదు. వారందరినీ క్షమించమని వేడుకుంటున్నా. ఇదినాకు కఠినమైన సమయం. నా 30వ పుట్టినరోజు, న్యూ ఇయర్ వేడుకలు, చివరకు నా సినిమా సక్సెస్‌మీట్స్‌కి కూడా దూరంగా ఉన్నా. దానికి బలమైన కారణమే ఉంది. త్వరలోనే కోలుకుని మీ ముందుకు వస్తా.' అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు నజ్రియా. ఈ పోస్ట్ చివర్లో తన పేరును 'నజ్రియా నజీం ఫహాద్' అని రాయడంతో ఫహాద్‌తో తాను విడిపోతున్నదని వస్తున్న వార్తలన్నింటికీ చెక్ పడినట్టయ్యింది.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146